# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 183 పేజీలు - 8 మంగళవారం 27 మే 2025


## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. కారును ఢీ కొన్న లారీ, నలుగురు దుర్మరణం

**తొలి అక్షరం/అమరావతి :మే 26 :** తూర్పు గోదావరి జిల్లా కొంతమూరు జాతీయ రహదారి వద్ద లారీ, కారు ఢీ కొన్న ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. విశాఖ వైపు వస్తున్న కారు, ఏలూరు వైపు వెళ్తున్న లారీ ఢీ కొనగా ఈ ప్రమాదం జరిగింది. లారీ టైర్ పంక్చర్ కావడంతో డివైడర్‌ను ఢీకొని అవతలివైపు ఉన్న రోడ్డులో కారుపై పడింది.కారులో ఉన్న ఐదుగురిలో ముగ్గురు స్పాట్‌లోనే చనిపోగా మరొకరు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరణించారు. గాయపడ్డ మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితులు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు మండలం పశివేదల గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు చెప్పారు.

## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని




- మనకు హాని కలిగించే చర్యలతోనో సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

**తొలి అక్షరం/గాంధీనగర్, మే 26 :** భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడమే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు-రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు వివరాలు 2లో

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు


- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క




**తొలి అక్షరం/హైదరాబాద్,మే26:** కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవిని రక్షిస్తూనే.. అడవి వివరాలు 2లో

## కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి


- అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 26 :** ప్రపంచదేశాలను గడగడలాడించిన కోవిడ్మళ్లీ భారత్‌లో వ్యాపిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1009 క్రియాశీల కేసులు నమోదు అయ్యాయి. వారం వ్యవధిలో 750 మంది కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ వివరాలు 2లో

## రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే26:** రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రా ల్లో నూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురు స్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో వివరాలు 2లో

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

- ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
- గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే26:** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం వివరాలు 2లో

## త్వరలోనే పిసిసి కార్యవర్గ మార్పు

- మంత్రివర్గ విస్తరణకు కూడా రాహుల్ ఒకే
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే26:** ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి వివరాలు 2లో



## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని వివరాలు 2లో

## 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

- వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే26:** అవినీతి రహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాల యంలోని తన కార్యాల యంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ వివరాలు 2లో

## కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బాహల్ కీలక సూచనలు చేశారు.కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పిన ఆయన.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిఎంఆర్ చీఫ్ సూచించారు.

## గిఫ్ట్ డీడ్ కోసం లక్ష లంచం డిమాండ్

### - ఎసిబికిచిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్

**తొలి అక్షరం/ఖమ్మం,మే26:** ఓ రైతు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ అరుణ సోమవారం ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడులో రెండువేల గజాల స్థలం ఉంది. దీనిని తన కుమారుడి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్‌ను అడగగా రూ.లక్ష వరకు డిమాండ్ చేశారు ఆ డబ్బులను ఇచ్చేందుకు నిరాకరించిన బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు ట్రాప్ చేసి సబ్‌రిజిస్ట్రార్‌కు సంబంధించిన డాక్యుమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావుకు ముందుగా రూ.30 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం తీసుకున్న డబ్బులను సబ్‌రిజిస్ట్రార్‌కు కార్యాలయంలో అందిస్తుండగా వారిద్దర్నీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

## 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

(మొదటి పేజీ తరువాయి)

విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి గారు సమీక్షించారు. మంత్రి గారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు- రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్- ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

## ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

### - కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే26:** భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి 28న విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు- ఆయన తెలిపారు.

## అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే26:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు- చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోదీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)

బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమా బాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## త్వరలోనే పిసిసి కార్యవర్గ మార్పు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించా డు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాం గ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రా న్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియా మకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**తొలి అక్షరం/సిద్దిపేట,మే26:** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్...




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 26:** సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన ( 122 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు,ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమం




**తొలి అక్షరం/దంతాలపల్లి మే 26:** సోమవారం రోజు దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ వచ్చి 50 శాతం సబ్సిడీతో వస్తున్న జీలగ విత్తనాలు మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ వరి విస్తీర్ణం అధికంగా పెరుగుతున్న క్రమంలో జీలుగును పచ్చిరొట్టగా వాడుకోవడం చాలా అవసరమని దంతాలపల్లి మండలానికి 350 క్వింటాళ్ల జీలుగా బస్తాలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారిని (మరిపెడ డివిజన్)శ్రీదేవి పాల్గొని పచ్చిరొట్ట విత్తనాల అవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మెంబర్స్ సంజీవరెడ్డి, AMC డైరెక్టర్ కొమ్ము వాసు , వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్, శిరీష , ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం యజమానులు దామోదర్ రెడ్డి, రాజు మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యారంగాన్ని గాలికొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- గురుకుల ఇంటర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యా రంగాన్ని కాపాడలేక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్రలను అమలు చేస్తున్నారని దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యా కార్పొరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయి కరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల ఇంటర్ కళాశాలలను ఎత్తివేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 11 జిల్లాల్లో దాదాపు వందలాది మంది పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారని, కళాశాలలను మూసివేయడం కన్నా కళాశాలలను అభివృద్ధి చేసి నిధులు కేటాయించి మరింత బలోపేతం చేయాలని, గురుకుల కళాశాలలో సరైన వసతులు కల్పించి నాణ్యమైన ఆహార భోజనాన్ని అందిస్తే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో విద్యార్థులలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు వెంటనే ఈ పోస్టులను భర్తీ చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా స్కాలర్షిప్ ఫీజుబకాయిలను విడుదల కాకపోవడం తో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పినటువంటి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభించకపోవడం ఉన్నటువంటి గురుకులాలను బలోపేతం చేయకుండా కొత్తగా గురుకుల ఇంటర్ కళాశాలలో మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మహబూబాబాద్ జిల్లా క్రికెట్ జట్టు విజయం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 26:** వరంగల్ ఇంట్రా డిస్టిక్ అండర్ 25 ,, రెండు రోజుల క్రికెట్ టోర్నమెంట్లో జనగామ జిల్లాపై 7 వికెట్ల తేడాతో విజయం సాధించిన మహబూబాబాద్ జిల్లా క్రికెట్ జట్టు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ నిర్ణయం మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యూ డి సి ఏ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంట్రా డిస్ట్రిక్ట్ ఆరు జిల్లాల అండర్ 25 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం జనగామ జిల్లా పరిధిలోని వంగలపల్లి క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో జనగామ జిల్లా జట్టుపై మహబూబాబాద్ జిల్లా జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది మొదట బ్యాటింగ్ చేసిన జనగామ జిల్లా జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 58 పరుగులకు ఆల్ అవుట్ కాగా మహబూబాబాద్ జిల్లా జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 135 పరుగులు చేసి ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్ లో మహబూబాద్ జిల్లా జట్టు 77 పరుగుల ఆదిత్యాన్ని సాధించింది తిరిగి రెండవ ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన జనగామ జిల్లా జట్టు 137 పరుగులకు ఆలౌట్ అయినది తిరిగి రెండవ ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన మహబూబాద్ జిల్లా జట్టు మూడు వికెట్లు కోల్పోయి 62 పరుగులు సాధించి మొత్తం మొదటి ఇన్నింగ్స్ ఆదిక్యం కలుపుకొని విజయం సాధించింది. జట్టు విజయం పట్ల మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ హర్షం ప్రకటించింది మాన్ అఫ్ ది మ్యాచ్ గా పది వికెట్లు మరియు 30 కీలకమైన పరుగులు సాధించిన సంతోష్ ఎంపికయ్యాడు. అదేవిధంగా ఈ మ్యాచ్లో శశిధర్,ప్రణయ్ గౌడ్, కెప్టెన్ చరిత్ రెడ్డి, శివకుమార్ తదితరులు రాణించారు. మహబూబాబాద్ జిల్లా జట్టుకు ప్రధాన కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ తోట వినయ్ కుమార్ వ్యవహరించారు. అని జిల్లా క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు..

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి




**తొలి అక్షరం/రామన్నపేట మే 26:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని రామన్నపేట మండలంలోని పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచకొండ సుధారాణి అన్నారు. గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ వద్ద పీ.టీ.ఎమ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ సుధారాణి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. యోగా, కరాటే, ఆటపాటల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని మానసికంగా, శారీరకంగా పిల్లలు అభివృద్ధి చెందాలంటే మరియూ తమ పిల్లల మంచి భవిష్యత్తుకు గట్టి పునాది ఉండాలంటే తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంగన్ వాడీ టీచర్లు సంధ్యారాణి, ధనమ్మ, నర్సింహ, తల్లిదండ్రులు, విద్యారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల 27 సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం

- 7వ తరగతి విద్యా బోధన చేసిన గురువుకీ సన్మానం



**పెద్దవంగర మే 26 (తొలి అక్షరం ):** పెద్దవంగర మండలం లోని వడ్డేకొతపెల్లి గ్రామం లొ ఓకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 27సంవత్సరాలకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లొ కలుసుకున్నారు వడ్డేకొతపెల్లి గ్రామం లొ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లొ 1998 లొ 7వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం అందరు కలిసి ఓకే వేదిక పైన కలుసుకున్నారు విద్యా బోదించిన గురువు దేవదానం గారికి గణస్వాగతము పలికి వారికి శాలువాతో సన్మానం చేసారు ఆ తరువాత అట పాటలతో ఆనందం వ్యక్తం తెలియచేసారు చిన్ననాటి జ్ఞాపకాలు యాది చేసుకొని ఆనందం లొ మునిగి పోయారు ఒక్కొక్కరు ఒక్కొక్క ఉద్యోగాలు చేస్తున్న కూడా సమయపాలన పాటించారు. కమటం విజయకుమార్. ముత్తినేని రజిత. శివరాత్రి సంపత్ కుమార్. నేరేటి యాకన్న. కవిత. మమత. కోరిపెల్లి కవిత. సమ్మక్క. ఎం డి అబ్జాల్. మాదవి. వన్ రాజ్. యశోద. సుధాకర్. సమ్మన్న. చిరంజీవి. వెంకన్న. బాలాజీ. రఫీ. సోమన్న. రవి.తదితరులు పాల్గొన్నారు







# అర్హులందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** షాద్ నగర్ నియోజకవర్గంలో విడుదలవారీగా నిరుపేదలు అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల, కాశీ రెడ్డి గూడ, కడియాల గుట తండా లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సీ లాల్, ఎంపిఓ జయంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరోజ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య గౌడ్,శేఖర్ గౌడ్,అర్జున్ రాజు నాయక్, లక్మన్, నర్సింలు పరిశురాం, జగన్,అంజయ్య, చింటూ, రాజు,మల్లేష్, రాజు గౌడ్, మల్లేశ్,రాఘవేందర్ రెడ్డిమాధవ రెడ్డి, శివ కుమర్,లింగం, దర్శన్ గౌడ్,ఆంజనేయులు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జూనియర్ కళాశాల నిర్మాణానికి 11.0 లక్షలు విరాళం అందించిన దేవశ్రీ ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం



**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, మే 26:** షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ఫరూఖ్ నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో ఉన్న దేవిశ్రీ ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ గోయంకా 11.0 లక్షల రూపాయల విరాళాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి అందించారు. కంపెనీ యాజమాని ప్రకాష్ గోయంకా మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చవివే పేద పిల్లలకు ఉజ్వల భవిష్యత్తుకై నాణ్యమైన విద్య అందించాలానే ఉద్దేశ్యంతో కళాశాల నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోముల బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ యూత్ కరేజ్...

- అని ఒక పేరుతో పెదవాలకి కడుపు నింపడానికి ముందుకు కదిలిన అధ్యక్షుడు అదిల్ షాద్ నగర్ యూత్ కరేజ్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** మా పని అభివృద్ధి చెందడానికి, ముందుకు సాగడానికి మరియు సమాజంలో స్థిరపడటానికి వీలు కల్పిస్తూ మమల్ని ముందుకు నడిపిస్తున మద్దతుదారులకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీకు దోచినంత ఆర్థిక సహాయం చేస్తూ ఈ షాద్ నగర్ యూత్ కరేజ్ ను ముందుకు నడిపిస్తారు అని కోరుకుంటున్నాము. ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ తినడానికి సరిపడే వస్తువులను అందిస్తున్నారు. (ఎస్ వై సి) అధ్యక్షుడు ఆదిల్, మాట్లాడుతూ. పేదలకు ఇంకా ఎన్నో సేవలు చేయాలనుకుంటున్నాము, పేద కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేయడమే తమ లక్ష్యమని అన్నారు.అధ్యక్షుడు ఆదిల్, ఎలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**తొలి అక్షరం/రామన్నపేట మే 26:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు మురళి గౌడ్ రోజువారీగా తన తాళ్ల పనిని పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా సాయంత్రం సమయంలో మార్కెట్ దగ్గర (నీర్నంల గ్రామంలో) ఎదురుగా వస్తున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టడం వలన అతనికి తీవ్ర గాయాలు అయినట్టు స్థానికులు తెలిపినారు ప్రథమ చికిత్స కోసం 108 వాహనం ద్వారా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతనికి తీవ్ర గాయాల వలన హైదరాబాద్ కు తరలించినట్లు స్థానికులు తెలిపినారుతాను కష్టం చేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితుల్లో మురళి గౌడ్ కు ఈ విధంగా కావడం చాలా బాధాకరమైన విషయం అని ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు తెలిపినారు

# పహిల్వాన్ పూర్ గ్రామము మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే26:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్ పురం గ్రామం మాదిరే పల్లెంపుకి చెందిన మద్ది అరుణమ్మ పాము కాటుకి మృతి చెందింది.కావున ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి ద్వారా 10000/- పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇందులో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గూడూరు నరసింహ రెడ్డి ద్వారా అందజేయడం జరిగింది.

## మృతుడు సంఘపాక నవీన్ పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామనికి చెందిన సంఘపాక నవీన్ మృతి చెందడం జరిగింది. మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి నవీన్ పార్థివదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని అన్నారు.

# సరస్వతి పుష్కరాలకు సీఎస్ వికాస్ రాజ్ దంపతులు



**తొలి అక్షరం/కాళేశ్వరం, మే 26 :** కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న సీఎస్ రామ కృష్ణా రావు దంపతులు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ దంపతులు, వడివట్టం, మేళ తాళాలతో ఆహ్వానం పలికిన ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు. అనంతరం సరస్వతి తల్లి చిత్రపటాన్ని అందించారు.పుష్కరాలు దిగ్విజయంగా నిర్వహించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను అభినందించి శాలువాతో సత్కరించిన సీఎస్.

# అసత్య ప్రచారం మానుకోవాలి..

- గ్రామ అభివృద్ధి పై చర్చకు సిద్ధం
- యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాస యాకయ్య



**తొలి అక్షరం/నరసింహులపేట మే 26:** నరసింహులపేట మండల కేంద్రాన్ని గత సంవత్సర కాలంలో డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో గ్రామాన్ని అంతర్గత సిసి రోడ్లతో అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని యూత్ కాంగ్రెస్ నర్సింహులపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాస యాకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో యాకయ్య మాట్లాడుతూ గత పాలకులు మండల కేంద్రాన్ని దత్తత తీసుకుని గాలికి వదిలేసి గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా శూన్యం చేశారని వారు విమర్శించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంతర్గత సిసి రోడ్లు గత 15 సంవత్సరాలుగా చేయకుండా ఉన్న వాటిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుర్తించి నేడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని దీనిని చూసి ఓర్వలేక కొంతమంది కావాలని దురుద్దేశంతో బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నరసింహుల పేట మండల కేంద్రం అంటే కుల మతాలకు అతీతంగా ఉంటుందని భక్తి భావంతో సోదర భావజాలంతో మెలుగుతారని అభివృద్ధి చేస్తుంటే అసత్య ప్రచారాలు మాట్లాడుతున్నారని అలా మాట్లాడే వారికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని వారు విమర్శించారు. దోమల యాదగిరి గౌడ్ మధుకర్ రెడ్డి సతీష్ గౌడ్ హరిలాల్ రాములు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మద్యం అమ్మకాలు అమోఘం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే26:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామాలల్లో 3 నుంచి 30వరకు బెల్టుషాపులు వరకు ఉంటున్నాయి. పొద్దున్నే లేవంగానే టీ-కాఫీలకు బదులుగా మద్యం తాగడం భార్యా పిల్లలను కొట్టడం,చంపడం అనేది నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతునే ఉన్నాయి. ఈ బెల్టుషాపులు వలన యువత మద్యంకు అలవాటు పడి వారు విచక్షణ జ్ఞానాన్ని మర్చిపోయి తమకు తాముగా ప్రాణాలు తీసుకునే పరిస్థితిలో ఉన్నారు. ఈ మద్యం వల్ల చాలా కుటుంబాలు నాశనం అవుతున్నాయి. ఈనాటి యువతను ఏం చేయాలని పిచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపులల్లో,కిరాణా దుకాణాల్లో,పాఠశాలల పరిసరాల దగ్గర గ్రామ పంచాయతీల దగ్గర ప్రతి చోట మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. మహిళలు బయటకు వెళ్లాలన్న పిల్లలు బయటికి వెళ్ళాలి అన్న ఎప్పుడు ఏమి జరుగుతుందో అని మహిళలు ఆందోళనగా ఉన్నారు. ప్రభుత్వం,అధికారులు, గ్రామాల్లోని పెద్దలు ఆలోచించి మద్యపానాన్ని నిషేధించాలని కోరుతున్నామని తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా చేయకూడదని కోరుతున్నామని గ్రామాల్లోని మహిళలు, యువతులు కోరుతున్నారు.

## మృతుడు నోముల సీతారాం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల ఆర్థిక సహాయం

- కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదిప్ రెడ్డి సౌజన్యంతో..



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తిమ్మపురం గ్రామవాసి నోముల రవీందర్ రెడ్డి తండ్రి నోముల సీతారాం రెడ్డి అనారోగ్య కారణంగా ఆదివారం రోజున సాయింత్రం 4:00 గంటలకు మరణించినారు. కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి 5000/- ఆర్థిక సాయం చేయడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు కొమిరెల్లి నర్సిరెడ్డి, మండల పార్టీ ఉపధ్యక్షుడు గొడ్డేటి శ్రీనువాస్ యాదవ్, తమ్మల మహేందర్ రెడ్డి, తుమ్మల(జీపు) నర్సిరెడ్డి,తోల్పునురి మల్లయ్య గౌడ్, నర్సయ్య,నరసింహ రెడ్డి, బొంత రవి,కొమిరెల్లి మల్లారెడ్డి, కొమిరెల్లి ప్రతాప్ రెడ్డి,కొస్న నర్సయ్య, తుమ్మల నర్సింహ రెడ్డి, నాగం మల్లారెడ్డి, బొంత రవి, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాలతో భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి

- మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 26:** వరి సాగు చేసే నేలలలో జీలుగు విత్తనాలు చల్లడం వల్ల భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి రాబట్ట వచ్చునని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.కురవి మండల కేంద్రంలో ఆంధ్ర బ్యాంకు సొసైటీ, ఆగ్రోస్ సెంటర్ లలో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నల్లు సుధాకర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పచ్చి రొట్టె ను ప్రతి ఒక్క రైతు తన పొలంలో వరి సాగు కన్నా ముందు తప్పనిసరిగా వేసుకోవాలని సహజసిద్ధమైన నత్రజని స్థాపన జరిగి రైతుకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, సొసైటీ డైరెక్టర్ సంజీవ,మండల వ్యవసాయ అధికారి నరసింహారావు ,జితేందర్ ,ఏ ఏ ఓ రాజేశ్వరి, చందూలాల్ ,కరణం రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# కూరెళ్లలో బడిబాట కార్యక్రమం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో సోమవారం రోజున బడిబాటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల కూరెళ్ళ ఆధ్వర్యంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్,మదర్స్ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ మాట్లాడుతూ మన గ్రామంలో బడిబాట కార్యక్రమానికి అందరూ తోడుబాటు అందిస్తున్నందుకు మొదటగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మదర్స్ కమిటీ సభ్యులను మన ఊరు పాఠశాలలో అధిక సంఖ్యలో పిల్లలు చేర్పించాలని ,ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి డబ్బులు వృధా చేసుకునే బదులు మన పాఠశాలలకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కలిపిస్తున్నది కనుక మన పిల్లలను మన పాఠశాలలో చేర్పించి మన పాఠశాల భవిష్యత్తును కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ మరియు హై స్కూల్ ఉపాధ్యాయులు కొంతం శ్రీను , జానయ్య, వెంకన్న , సురేందర్, అండాలు ,రామానుజమ్మ, రాజయ్య, మరియు ఎఎన్ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఖరాబైన వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 26:** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కేంద్రంలోని ఆర్ఐ స్టోర్స్ మరియు ఎం.టి సెక్షన్ వద్ద ఉన్న ఖరాబైన, పనికిరాని వాహన భాగాలు, ఫర్నిచర్, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వస్తువుల బహిరంగ వేలం తేదీ 26-05-2025న విజయవంతంగా నిర్వహించబడింది.ఈ వేలంలో:ఎం.టి సెక్షన్ నుంచి వచ్చే ఖరాబైన వాహన భాగాల ద్వారా మొత్తం రూ. 46,200/- ,ఆర్ఐ స్టోర్స్ లోని ఇతర వస్తువుల ద్వారా మొత్తం రూ. 1,25,900/- ఆదాయం లభించింది.ఈ బహిరంగ వేలం పారదర్శకంగా మరియు శాంతియుత వాతావరణంలో పూర్తి కావడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్,డి.సి.ఆర్.బి సీఐ సత్యనారాయణ, ఎస్. బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఏవో సువరింటెండెంట్, మరియు ఆర్.ఐ బి.సోములు నాయక్,ఆర్.ఐ భాస్కర్ సమక్షంలో వేలం వేయడం జరిగింది.ఈ మొత్తం సొమ్మును జిల్లా ట్రెస్సెరీ లో డీడీ ద్వారా జమా చేయడం జరిగింది.

# లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం

- పరిశీలించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్..



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 26:** సోమవారం నుండి జిల్లాలో ప్రారంభం అయిన లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం, అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ఏడి ఎస్-ఎల్ఆర్ నరసింహమూర్తి,తో కలిసి కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) మీసేవ ద్వారా ట్రైనింగ్ చేసి లైసెన్స్ లు పొందుటకు ఈరోజు మొదటి విడతగా (203) మందికి ఈ రోజు నుండి జూలై 26, వరకు (50) రోజులు పాటు ఉదయం:9 గంటల నుండి సాయంత్రం:5 గంటల వరకు రెండు సెక్షన్స్ గా చేసి థీరి, ప్లాటింగ్ కు ఒకసెక్షన్, క్షేత్ర స్థాయి సర్వే, ప్లాటింగ్కు ఒక సెక్షన్ కింద తరగతులు, నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,శిక్షణా కార్యక్రమంకు హాజరైన సర్వేయార్లుకు సర్వే మెటీరియల్ అందచేశారు,



# ఆపరేషన్ సింధూర్‌ని విజయవంతం చేసిన భారత సైనికులకు సెల్యూట్..

- ప్రపంచ దేశాలకు భారత శక్తిసామర్థ్యాలను చాటి చెప్పిన ఇండియన్ ఆర్మీ..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- షాద్ నగర్ పట్టణం లో నిర్వహించబోయే తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి అందే బాబయ్య..







**తొలి అక్షరం/షాద్ నగర్,మే 26:** భారత ప్రధాని మోడీ సమర్థ నాయకత్వములో ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు వందనం తెలుపుతు 28 మే బుధవారం నాడు షాద్ నగర్ పట్టణం లో నిర్వహించబోయే తిరంగా ర్యాలీ కి సంబంధించిన ప్రిపరేషన్ మీటింగ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి అందే బాబయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్యం అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వెంకటేష్ గుప్త, ప్యాట అశోక్,వంశీ కృష్ణ,మల్చలం మురళి,ఇసునాతి శ్రీనివాస్,మోటే శ్రీను,పట్టణ అధ్యక్షులు హరి భూషణ్,పిట్టల సురేష్,రాధికా,లక్ష్మీకాంత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,ఎదిర రాజు,రణధీర్ గౌడ్ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన భారత సైనికులకు అభినందనలు తెలుపుతూ 28 నాడు షాద్ నగర్ లో జరగబోయే తిరంగా ర్యాలీ లో పార్టీలకు మతాలకు అతీతంగా పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని,సైనికులకు ఆత్మ స్థైర్యాన్ని నింపాలని అన్నారు.పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, చాలా మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు.వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని, ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు.ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని అన్నారు.భారత్ మిస్సైల్ల ముందు పాకిస్తాన్ అమెరికా చైనా మిస్సైళ్లు పని చేయలేదని,భారత్ శక్తి వంత మైన దేశంగా నిలిచించని అన్నారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతం ప్రపంచానికి భారత్ శక్తి సామర్థ్యాలు ఎంత గొప్పవని తెలిసిందని,అదే కాకుండా శత్రు దేశాల మిస్సైల్ అన్ని రకాల దాడులను భరత్ సమర్తవంతముగా తిప్పి కొట్టి ప్రపంచానికి మన శాస్త్ర సాంకేతిక ఆయుధాల శక్తిని చూపిందని దేశమంత ఒక్కటి గా ఐక్యత ప్రదర్శిందని అన్నారు.28నాడు షాద్ నగర్ పట్టణం లో అంబెడ్కర్ విగ్రహం నుండి శివాజి విగ్రహం వరకు ర్యాలీ ఉంటుంది.అదేవిదంగా తిరిగి అంబెడ్కర్ విగ్రహం వద్ద సభ ఉంటుంది ఇందులో భాగంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జె నర్సింహా బోయ కుర్మయ్య,రొళ్ళు రఘురామ్ గౌడ్,బోయ శంకర్,కంచుకోట నర్సింలు,మహేష్ ,మిద్దె గణేష్ హన్మంత్ శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తా..:ఎమ్మెల్యే డా" మురళీ నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 26:** మహబూబాబాద్ మున్సిపాలిటీలో గల మూడుకోట్లు సీంటర్,ముత్యాలమ్మ గుడి సెంటర్, కురవి ఫ్లైఓవర్ జంక్షన్లు సుందరికరణకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా'మురళీ నాయక్ వైస్సార్, వివేకానంద జంక్షన్లు పునః ఉద్ధరణ కు శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి సుమారు కోటి పది లక్షల రూపాయలతో పట్టణ ప్రగతి మున్సిపల్ నిధులు కింద మంజూరు చేయించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చాం.మానుకోట పట్టణాన్ని సుందర నగరంగా తీర్చేదిద్దడమే మన ప్రభుత్వ లక్ష్యం.అభివృద్ధి కీ సహకరించిన ప్రతి ఒకరికి ప్రతేక కుర్తింపు ఉంటుంది.అండర్ డ్రైనేజ్ పనులను,ఓ ఆర్ ఆర్, బైపాస్ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు.మానకోట నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అభివృద్ధిలో తోడై ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ వార్డ్ కౌన్సిలర్స్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సిపిఐ ముఖ్య నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ సమితి ఆవిర్భావం..!

- సింగరేణిలో అవినీతి పెట్రేగిపోతుంది..
- కార్మిక హక్కులు కాపాడే నాయకులే ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్నారు..!
- తల్లి సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు పరిరక్షణ సమితి ఏర్పాటు..
- మారుపేరుల సమస్య పరిష్కరించకుంటే 72గంటల దీక్ష చేపడుతా: గంట సత్యనారాయణ రెడ్డి

**తొలి అక్షరం/గోదావరిఖని: మే26:** తెలంగాణ ఏర్పడ్డాక సింగరేణిలో నూతన బొగ్గు గనులు, ఒక్క ఉద్యోగం ఏర్పాటు కాలేదని, ఎంతోమంది కార్మిక నాయకులు ఈ ప్రాంతంలో ఎదిగిన సింగరేణి సంస్థను కాపాడేందుకు కృషి చేస్తాలేరని, చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరాయన్నచందంగా వ్యవహరిస్తున్నారని సీనియర్ నాయకులు గంట సత్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ అడ్డుకుంటూ నూతన బొగ్గు గనులు, ఈ ప్రాంతంలో భూములు కోల్పోయిన, నిరుద్యోగ యువతకు పదివేల ఉద్యోగాల సాధన, అవినీతి నిర్మూలనకై సింగరేణి పరిరక్షణ సమితి ఆవిర్భవించానుందని పేర్కొన్నారు. సింగరేణి 11 డివిజన్లో నుండి గోలేటి నుండి భూపాలపల్లి వరకు కార్మిక హక్కుల రక్షణ సింగరేణి పరిరక్షణకై సీనియర్ నాయకులు కొత్తగూడెం నుండి గొల్లపల్లి రామగుండం నుండి గుమ్మడి కుమారస్వామి లక్ష్మీపతి గౌడ్ లతో పాటు పలువురిని బాధ్యులను ప్రకటించారు. వ్యవస్థాపక అధ్యక్షులుగా గంట సత్యనారాయణ రెడ్డి వ్యవహరించనున్నారు. కాగా సింగరేణి వ్యాప్తంగా సుమారు 3000 మంది ఉద్యోగాలకు ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత మారు పేర్ల విజిలెన్స్ బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ ను డిమాండ్ చేశారు. ప్రజా పాలన ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు కొల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఇన్చార్జి మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలుస్తామని మారుపేర్ల సమస్య పరిష్కారానికై అవసరమైతే 72గంటల నిరసన దీక్ష చేపడుతానని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చదరంగం పోటిల్లో షాద్ నగర్ చెస్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 26:** హైదరాబాద్‌లో ఎల్ బీ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 09 బాలికల బాలుల చదరగ పోటీలు నిర్వహించిన్నారు. షాద్ నగర్ చెస్ అకాడమీ క్రీడాకారులు పోటీలలో పాల్గొన్న విద్యార్థులు అండర్ 09 బాలుల విభాగలో కార్తికేయ, సుమీత్ కుమార్, అండర్ 09 బాలికల విభాగలో ఈశాని చందరగా క్రీడాకారులు అందరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి మెరిట్ సర్టిఫికెట్ లు,గోల్డ్ మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా కోచ్ జగన్ మాట్లాడుతూ మెదడుకు పదును చేయాలంటే చెస్ ఆడాలని దీనితో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు చురుకుగా తయారు అవుతారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.







## యాదవులకు గుర్తింపు దక్కే వరకు పోరాటం చేస్తాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

**తొలి అక్షరం/కోరుట్ల మే 25:** ప్రభుత్వ పరంగా,కుల సంఘాల ప రంగా,పార్టీల పరంగా జగిత్యాల జి ల్లాలో ఉన్న యాదవులకు గుర్తింపు దక్కే వరకు పోరాటం చేస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడ గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.ఇబ్రహీం పట్నం మండలం అమ్మక్క పేట గ్రా మ యాదవ సంఘ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొట్ల చి న్నయ్య యాదవ్,మ్యాదరవేని రా మంజనేయులు యాదవ్ ,అంకం శంకర్ యాదవ్ ,ముక్కెర లింబాద్రి యాదవ్,గుండెల నాగేష్ యాదవ్, మండల నాయకులు ముక్కెరవేణు గోపాల్ యాదవ్,పంతంగి వెంకటేష్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్య త్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం జనాభా ప్రా తి పదికన యాదవులకు దక్కాల్సి న హక్కుల సాధన తదితర విష యాలు చర్చించారు.అ మ్మక్క పేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 36 మంది సభ్య త్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ఈ కార్యక్రమంలో అమ్మక్క పేట గ్రామ యాదవ సంఘ పెద్ద మ నుషులు,సంఘ సభ్యులు జక్కుల మనోజ్ యాదవ్,మాధం రాజన్న యాదవ్, డాక్టర్ మనోజ్ యాదవ్, నూకల మహేష్ యాదవ్,మాధం శేఖర్ యాదవ్,వన్నెవేణి మహేం దర్ యాదవ్, గోపి గంగాధర్ యా దవ్, అగ్గ రాజారెడ్డి యాదవ్, వంగ మధు యాదవ్ పాల్గొ న్నారు..







## మహబూబాబాద్ రైల్వే స్టేషన్ను సందర్శించిన ఎమ్మెల్సీ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 26:** జిల్లా,పట్టణ ప్రజల డిమాండ్ మేరకు,భవిష్యత్ అవసరాలు,మౌలిక సదుపాయాలు కల్పించాలని రైల్వే సెంట్రల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, సికింద్రాబాద్ డివిజన్ ఏ డి ఆర్ ఎం రాధాకృష్ణన్ కి, వినతిపత్రం అందజేసిన,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఎమ్మెల్సీ వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ డా,రాంమోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,మంగళపల్లి కన్న, కొండపల్లి కరుణాకర్ రెడ్డి,వెంకటాద్రి, అంబరిష,రామకృష్ణ,మడత వెంకన్న, శివకుమార్, శంకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలి..

- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సిఎంఓఏఐ

**తొలి అక్షరం/గోదావరిఖని: మే26:** సింగరేణి అధికారుల సమస్యలలో ప్రధానమైన వేతన బకాయిల్లో పిఆర్పి 2022 – 23 సంవత్సరపు బకాయిలు చెల్లించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు సిఎంఓఏఐ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. సింగరేణి ఇతర ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్, ఐఐటి, ఐఐఎం ఫీజు రీఎంబర్స్మెంట్ అధికారులకు కూడా వర్తింపజేయాలని, ఈ సమస్యల పరిష్కారానికి, ఇటీవల అధికారుల సంఘం ఏరియా కమిటీ సమావేశం లోచేసిన తీర్మానం మేరకు సిఎంఓఏఐ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, సింగరేణి సి అండ్ ఎండి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి బ్రాంచ్ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, పొనుగోటి శ్రీనివాస్ సెంట్రల్ వైస్ ప్రసిడెంట్, వీరారెడ్డి సీనియర్ సెక్యూరిటీ అధికారి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/వనపర్తి:** వనపర్తి పట్టణం 22వ వార్డు భగత్ సింగ్ నగర్ చెందిన మహేశ్వరమ్మ వారి కుమారుడు భరత్ కుమార్ ఇటీవల మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపు నుండి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాజీ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహణ

**తొలి అక్షరం/కోరుట్ల మే 26:** మెట్ పల్లి పురపాలక సంఘం లో ఎస్సీ,మైనారిటీ, క్రిస్టియన్,ఈ బీసీ ద రఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వ హించడం జరిగింది పలువురు బ్యాంకు మేనేజర్లు,మరియు కమిషనర్ టి.మో హన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి వారు చేసే వ్యాపారం పై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో మే నేజర్ వెంకటలక్ష్మి,సానిటరీ ఇన్స్పెక్టర్ ర త్నాకర్,టిఎంసి సోమిడి శివ,ముజీబ్, బ్యాంక్ మేనేజర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోళ్లు మిథ్య !



తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలు కావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవుతున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండి గింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.



## బంగ్లాను అమెరికాకు అమ్మే యత్నాలు

### - యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా మండిపాటు

**న్యూఢిల్లీ,మే 26:** మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామిలీగ్ పార్టీని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు- వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూఅనుకోలేదని షేక్ హసీనా వివరించారు.



## కౌలు రైతులపై శీతకన్ను

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం జపించే మాటలుగా ఉన్నాయి. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉందా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబందాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండించే కౌలురైతుల, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదలు భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు.అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే. కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం,సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు ఆందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడింది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడింది. దీన్ని ఉపయోగించుకుని భూకామందులు సొంత సేద్యం పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆచరణలో కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడింది.

## అమెరికా ప్రతిష్ఠకే తీరని నష్టం



ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్శిటీలో విద్యార్థుల ప్రవేశాన్ని ట్రంప్ ప్రభుత్వం నిషేధించడం అక్కడ ప్రస్తుతం చదువుతున్న వేలాది మంది విదేశీ విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్ నగరాల్లో ఉన్న క్యాంపస్‌ల్లో 6800 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తోంది. దాదాపు 100కు పైగా దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ ఏటా ప్రవేశం పొందుతున్నారు. ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్శిటీలో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన మొత్తం 10,158 మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారు. 202425 విద్యా సంవత్సరంలో ఈ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని విద్యాసంస్థల్లో కలిపి 788 మంది భారతీయ విద్యార్థులు నమోదయ్యారు. ప్రస్తుతం ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం తరువాత ఇతర విశ్వవిద్యాలయాలకు బదిలీ కావలసిన గందరగోళ పరిస్థితి ఏర్పడింది.లేకుంటే వారు చట్టబద్ధతను కోల్పోయే ప్రమాదం తప్పదు. అయితే తాము విధించిన ఆరు షరతులకు యూనివర్శిటీ అంగీకరిస్తే విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని యథాతథంగా కొనసాగించవచ్చని ట్రంప్ సర్కారు మెలిక పెట్టింది. ట్రంప్ ఆదేశాలను సవాలు చేస్తూ హార్వర్డ్ యూనివర్శిటీ ఫెడరల్ కోర్టులో దావా వేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన బోస్టన్‌లోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి అల్లిసన్ బుర్రోగ్స్ శుక్రవారం ట్రంప్ యంత్రాంగం జారీ చేసిన నిషేధాజ్ఞలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఏదెలాగైనా హార్వర్డ్ యూనివర్శిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశానికి ఇక వీలు లేనట్టే. ప్రస్తుతం అక్కడ చదువుతున్న విదేశీ విద్యార్థులు వేరే యూనివర్శిటీకి బదిలీ కావాలి. లేకుంటే వారిని అక్రమ ప్రవాసులుగా పరిగిణించాల్సి వస్తుందని అమెరికా అంతర్గత భద్రతా విభాగం హెచ్చరిస్తోంది. ట్రంప్ సర్కారు ఉత్తర్వుల ప్రకారం స్టూడెంట్ అండ్ ఎక్సేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్ఇవిపి) సర్టిఫికేషన్ రద్దు చేయడంతో ఎఫ్1 లేదా జే1 వీసా కింద విదేశీ విద్యార్థులకు ఈ యూనివర్శిటీలో ప్రవేశార్హత ఉండదు. ట్రంప్ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. 140 పైచిలుకు దేశాలనుంచి వచ్చే విద్యార్థులు, మేధావులకు, బోధకులకు ఆతిథ్యమిచ్చే సామర్థం హార్వర్డ్ యూనివర్శిటీకి ఉందని, దీన్ని సజావుగా కొనసాగించడానికి తాము కట్టుబడి ఉన్నామని హార్వర్డ్ ప్రతినిధ జాసన్‌న్యూటన్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.ఈ విదేశీ ప్రతిభావంతులు యూనివర్శిటీని, దేశాన్ని సుసంపన్నం చేస్తున్నారని ఉదహరించారు. భారత విద్యార్థుల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఏటా ఏకంగా 900 కోట్ల డాలర్ల మేరకు ఆదాయం సమకూరుతోందని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ విద్యా సలహాదారు అజయ్ భుటోరియా గుర్తు చేశారు. ఇన్నోవేషన్, టెక్నాలజీ, వైద్య తదితర రంగాల్లో అమెరికా అగ్రస్థానంలో ఉండటం వెనుక భారత విద్యార్థుల కృషి ఎనలేనిదన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు రెడ్‌కార్పెట్ పరిచేందుకు బ్రిటన్, కెనడా దేశాలు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హాంగ్‌కాంగ్‌లోని ఒక విశ్వవిద్యాలయం.. హార్వర్డ్‌లో తదుపరి విద్యాసంవత్సరం కొనసాగించలేని విద్యార్థుల కోసం హాంగ్‌కాంగ్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయం చేస్తామని తెలియజేసింది. హార్వర్డ్ వర్శిటీ విదేశీ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం నిషేధం ప్రకటించడంపై చైనా తీవ్రంగా విమర్శలు చేసిన వెంటనే హాంకాంగ్ యూనివర్శిటీ ఈ అవకాశాన్ని ప్రకటించడం గమనార్హం. ప్రస్తుతం హార్వర్డ్‌లోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 1000 కంటే ఎక్కువ సంఖ్యలో చైనా విద్యార్థులు చదువుతున్నారు. హార్వర్డ్ క్యాంపస్‌లో గత సంవత్సరం చైనీస్ పారామిలిటరీ గ్రూప్ సభ్యులకు శిక్షణ ఇచ్చారని అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆరోపించడంఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలాగే అమెరికా వ్యతిరేక, ఉగ్రవాద సమర్థకులు యూదు విద్యార్థులను వేధించడం, దాడి చేయడానికి హార్వర్డ్ క్యాంపస్‌లో అనుమతించడం జరిగాయని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. మొత్తం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రాచీన ప్రఖ్యాత విద్యాసంస్థ హార్వర్డ్‌ను చిక్కుల్లో పెడుతున్నారు. యూనివర్శిటీకి మంజూరయ్యే కొన్ని మిలియన్ల డాలర్ల నిధులను గ్రాంట్లను స్తంభింప చేశారు. ప్రపంచం మొత్తం మీద అత్యంత ప్రతిభావంతులను హార్వర్డ్ యూనివర్శిటీ ఆకర్షిస్తోంది. వారు నచ్చి ఎంచుకున్న ఆయా రంగాల్లో ఆరితేరేలా శిక్షణ కల్పిస్తోంది. ఉదార వాదానికి, విజ్ఞాన సృష్టికి, ప్రపంచీకరణను ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చేస్తోంది. కానీ ఈ యూనివర్శిటీలో మైనారిటీలకు, ముఖ్యంగా ఆఫ్రికన్ అమెరికన్లకు ప్రవేశం లేకుండా నిరోధించే పోకడలు కనిపిస్తున్నాయి. హార్వర్డ్ యూనివర్శిటీ విదేశీ విద్యార్థుల విరాళాలు, ఫీజుల పైనే ఎక్కువగా ఆధారపడుతోందని, వారికి విశేషాధికారాల వీసాలను కల్పిస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ట్రంప్ ఉత్తర్వులకు కోర్టులు తాత్కాలికంగా బ్రేకు వేసినప్పటికీ, ఇప్పుడు జరిగిన నష్టం కేవలం హార్వర్డ్ వర్శిటీకే కాదు, అమెరికా ఉన్నత విద్యాసంస్థల ప్రతిష్టకు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు తీరని నష్టం ఏర్పడింది.

# హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించిన సన్‌రైజర్స్



ఐపీఎల్ 2025లో భాగంగా కోల్?కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్?లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజృంభించింది. బ్యాటింగ్‌తో భారీ టార్గెట్?ను నిర్దేశించి బౌలింగ్?లో కూడా అదరగొట్టింది. దీంతో కొండంత లక్ష్యాన్ని చేరుకోలేక కోల్?కతా చతికలపడింది. 168 పరుగులకే ఆలౌట్ అయింది. 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఇప్పటికే రెండు జట్లు కూడా ప్లేఆఫ్స్? రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించింది సన్?రైజర్స్ జట్టు. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (105లిబీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో దుమ్మురేపాడు. ట్రావిస్ హెడ్ (76బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదరగొట్టాడు. అభిషేక్ శర్మ (32బీ 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు కూడా మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (29బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కొండంత లక్ష్యఛేదన కోసం బరిలో దిగిన కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు, 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మనీశ్ పాండే (37) టాప్ స్కోరర్?గా నిలిచాడు. హర్షిత్ రాణా (34లి) పరుగులు రాబట్టాడు. ఓపెనర్ సునీల్ నరైన్ (31బీ 16 బంతులలో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) కాస్త దూకుడుగా ఆడినా దాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మాత్రం మలచలేకపోయాడు. అజింక్య రహానె (15), అంగ్‌క్రిష్ రఘువంశీ (14), రమణ్‌దీప్ సింగ్ (13), క్వింటన్ డాకాక్ (9), రింకు సింగ్ (9) తమ ఇన్నింగ్స్?తో నిరాశపరించారు. రస్సెల్ గోల్డెన్ డకౌటయ్యాడు. సన్?రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్?, ఇషాన్ మలింగ, హర్ష్? దూబే తలో మూడు వికెట్లు పడగొట్టారు. తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# శ్రేయస్‌కు అన్ని ఫార్మాట్లు ఆడే సత్తా ఉంది

## • శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై సెహ్వాగ్ • సెలక్షన్ కమిటీపై సెహ్వాగ్ ప్రశ్నల వర్షం

వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ స్థానంలో టెస్టు సారథిగా శుభ్‌మన్ గిల్ పేరును ప్రకటించారు. ఫాం కోల్పోయి తంటాలు పడుతున్న రిషబ్ పంత్‌పై మేనేజ్మెంట్ నమ్మకం ఉంచి వైస్ కెప్టెన్సీ ఇచ్చింది. మరోవైపు భారత్ నుంచి రెండో ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్‌కు 8 ఏళ్ల తర్వాత జట్టు నుంచి పిలుపు వచ్చింది. యంగ్ ఓపెనర్ సాయి సుదర్శన్ సహాలు పలువురు యువ ఆటగాళ్లను జట్టులో చేర్చారు. అయితే, అనూహ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు ఇంగ్లాండ్ పర్యటించిన జట్టులో చోటు దక్కలేదు. అతడు అత్యుత్తమంగా ఆడుతున్నా ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నలు తలెత్తున్నాయి. అజిత్ అగర్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీని అభిమానులు, మాజీ క్రికెటర్లు సైతం అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై ప్రశ్నిస్తున్నారు. తాజాగా వీరేంద్ర సెహ్వాగ్ సైతం అయ్యర్ కు మద్దతుగా నిలిచి ప్రశ్నలు లేవనెత్తాడు. ఇంగ్లాండ్ పర్యటన నుంచి శ్రేయస్ అయ్యర్‌ను మినహాయించడంపై మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ బీసీసీఐని ప్రశ్నించాడు. టెస్ట్ జట్టులో అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై క్రికబజ్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ, “ఖచ్చితంగా అతనికి ఎక్కువ గుర్తింపు దక్కలేదు. పంజాబ్ జట్టును ఐపీఎల్ లో ముందుండి నడిపిస్తున్నాడు. గత సీజన్లో కోల్‌కతాను విజేతగా నిలిపాడు అయ్యార్. ఐపిఎల్ సీజన్ లో రాణించకపోవడంతో రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ దక్కలేదని మనోజ్ తివారి అన్నాడు. కానీ శ్రేయర్ అయ్యర్ సీజన్ అద్భుతంగా ఉంది. ఇటీవల భారత జట్టులో కం బ్యాక్ ఇచ్చాక మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు ఐపీఎల్‌లో అతను పంజాబ్ కెప్టెన్ కూడా. అలాంటి బ్యాటర్ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఎందుకు ఆడలేడు? అతను ఖచ్చితంగా మూడు ఫార్మాట్లలోనూ ఆడగల ప్లేయర్” అని అన్నారు. ఐపిఎల్ సీజన్ 18లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్లలో శ్రేయస్ అయ్యర్ ఒకరు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 488



పరుగులు చేశాడు. 2014 తర్వాత సుదీర్ఘ కాలానికి మొదటిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అది అయ్యర్ కెప్టెన్సీలోనే జరిగింది. కనుక అయ్యర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయాల్సి ఉండేదన్నారు. మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు, ఆటగాళ్లను ఆ పర్యటనకు తీసుకెళ్లడం మంచిది. అప్పుడు వారు మంచి ప్రదర్శన చేసే అవకాశం ఉంది. తాను అయ్యర్‌ను అతన్ని టెస్ట్ జట్టులో ఉండాలని భావిస్తున్నను. ఇలాంటి ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు ఉంటే, ప్రత్యర్థి జట్టు టెన్షన్, భయం కలుగుతుంది. ఇంగ్లాండ్ ఓవర్ కు 6, 7 పరుగుల వేగంతో ఆడుతుంది. భారత జట్టు 4–5 పరుగులతో ఆడినా, వారిపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని సెహ్వాగ్ అన్నాడు. అయ్యర్ 2021లో టెస్ట్‌లో అరంగేట్రం చేశాడు. ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్‌తో తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ మధ్యలో అతను 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, వాటిలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతను ఒక శతకం, 5 అర్ధశతకాలు చేశాడు.ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్ ఇండియా ఆటగాళ్లుశుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్/ వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, నితీష్ కుమార్ రెడ్డి, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్.

# చివరి దశకు ధోనీ కెరీర్

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ వార్త మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రవిశాస్త్రి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రతి సంవత్సరం మైదానంలోకి తిరిగి దిగడం ఒక సవాలుగా మారిందన్నాడు ధోనీ. అతడి సారథ్యంలో చెన్నై జట్టు 5 ఐపీఎల్ ట్రోఫీలు సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య %శూా% 2025లో 66వ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ కోసం %+ు% కెప్టెన్ శుభ్‌మన్ గిల్, %జూఖ% కెప్టెన్ ధోని కూడా వచ్చారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ధోని ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ధోని టాస్ సమయంలో పిచ్, వాతావరణం గురించి మాట్లాడిన తర్వాత తన జట్టు గురించి వివరించాడు. సీజన్ తో ముగిసినట్లేనా అని అడిగిన ప్రశ్నకు ధోనీ బదులిస్తూ.. తన శరీరం ఇంకా సహకరిస్తోందని, కానీ ప్రతి సంవత్సరం తిరిగి రావడానికి ఒక కొత్త సవాలు ఎదురవుతుంది. బాడీ మెయింటెనెన్స్ చాలా అవసరం. కెరీర్ చివరి దశలో ఉన్నానని నాకు తెలుసు. ఈ సమయంలో ఏ ఆటగాడికైనా ఇలాగే ఉంటుంది. జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించాను, 18 ఏళ్లు ఐపీఎల్ ఆడాను. అయతే శరీరం సహకరించేందుకు తన ఫిట్ నెస్ గురించి చూసుకున్న వారికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ సీజన్‌లో మొదట రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. రుతురాజ్ గాయంతో ఐపీఎల్ సీజన్ మధ్యలోనే వైదొలగడంతో ధోనీ చేతికి సీఎస్కే పగ్గాలు వచ్చాయి. వచ్చే సీజన్‌లో రుతురాజ్ మళ్ళీ %జూఖ% కెప్టెన్‌గా కనిపించవచ్చు. ధోనీ వచ్చే సీజన్ ఆడినా కెప్టెన్ గా మాత్రం అతడు ఉండడు. రుతురాజ్ లేక మరో ప్లేయర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అందుకే సీఎస్కే కెప్టెన్‌గా ధోనీ చివరి మ్యాచ్ ఆడేశాడని భావించవచ్చు.ఎంఎస్ ధోని వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడతాడా లేదా అనే దాని గురించి ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. తన శరీరం సహకరిస్తే వచ్చే సీజన్లో మళ్లీ మైదానంలో కనిపిస్తా అని ఇటీవల చెప్పాడు. మరో సీజన్ అంటే 8 నెలలు టైం ఉంటుందని, అప్పటికీ శరీరం సహకరిస్తే సీఎస్కే మేనేజ్‌మెంట్‌కు తన పరిస్థితి తెలియజేస్తానని ధోనీ స్పష్టం చేయడం తెలిసిందే.



# 2025లో అద్భుతమైన ఫామ్‌లో రోహిత్ శర్మ

## • మరిన్ని భారీ రికార్డులకు అడుగు దూరం

ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2025లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ 150 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 305 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ కంటే ముందు ర్యాన్ రికెల్టన్(361), సూర్యకుమార్ యాదవ్(583) మాత్రమే ఉన్నారు.పంజాబ్ కింగ్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ శర్మ రెండు భారీ రికార్డులపై కన్నేశాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో 67 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 7000 పరుగుల మార్కును చేరుకుంటాడు. రోహిత్ ఆ ఘనతను సాధించిన రెండో బ్యాటర్ అవుతాడు. ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించాడు. విరాట్ కోహ్లీ ఖాతాలో 8552 పరుగులు ఉండగా.. రోహిత్ శర్మ ఖాతాలో 6933 పరుగులు ఉన్నాయి. విరాట్, రోహిత్ తర్వాత క్యాష్ రీచ్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళు ్లగా శిఖర్ ధావన్(6769), డేవిడ్ వార్నర్(6565), సురేష్ రైనా(5528) ఉన్నారు. ఈ చారిత్రాత్మక విజయానికి చేరువలో ఉన్న రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును సాధించే అవకాశం ఉంది. ఎందుకంటే ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకుంది. ఇది కాకుండా, రోహిత్ శర్మ ఐపీఎల్‌లో 300 సిక్సర్లు కొట్టిన రెండో ఆటగాడిగా నిలిచేందుకు కేవలం 3 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. హిట్‌మ్యాన్ తన ఐపీఎల్ కెరీర్‌లో 297 సిక్సర్లు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది, అతను 357 సిక్సర్లు కొట్టాడు.



# పూరీలో స్పీడ్ బోట్ బోల్తా..

## • ప్రమాదం నుంచి బైటపడ్డ సౌరభ్ గంగూలీ ఫ్యామిలీ

సౌరభ్ గంగూలీ సోదరుడు , ఆయన భార్య ఒడిషాకు వెళ్లారు. అక్కడ స్పీడ్ బోట్ లో ఎక్కి సముద్రంలోకి వెళ్లారు. ఇంతలో స్పీడ్ బోట్ కాస్త బోల్తా పడింది. ఈ ఘటనతో ఒక్కసారిగా కుటుంబం టెన్షన్ కు గురైంది. సమయానికి లైఫ్ జాకెట్ ఉండటం వల్ల ప్రాణాలతోబైటపడ్డారని చెప్పుకొవచ్చు. వివరాల్లోకి వెళితే, స్నేహాశీష్ గంగూలీ, ఆయన భార్య అర్పిత పూరీ సముద్ర తీరంలో వాటర్ గేమ్స్ ఆడుతున్నారు. దీనిలో భాగంగా స్పీడ్ బోట్ ఎక్కి అక్కడ సర్ఫింగ్ చేస్తున్నారు. ఇంతలో ఒక్కసారిగా బోట్ బోల్తా పడింది. దీంతో బోట్ లో ఉన్న గంగూలీ సోదరుడు,ఆయన భార్య ఇద్దరు కూడా నీళ్లలోకి పడిపోయారు. కానీ వారు లైఫ్ జాకెట్ వేసుకుని ఉండటం వల్ల ప్రాణాలతో బైటపడ్డారు. వెంటనే అక్కడున్న మిగత బోట్ వారు వేగంగా స్పందించి, అక్కడకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి బోటు నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని అర్పిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగినప్పుడు బోటులో తగినంత మంది ప్రయాణికులు లేరని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా అర్పిత మాట్లాడుతూ, “సముద్రంలో అలల తీవ్రత ఎక్కువగా ఉందని, ఒక్కో స్పీడ్‌బోటులో 10 మంది ప్రయాణికులు ఉండాలన్నారు . కానీ డబ్బులకు కక్కుర్తి పడి తక్కువ మందితొ బోట్ ను తీయడం వల్ల.. తెలికైన బోట్ అలల తాకిడికి తిరగబడిందని చెప్పుకొచ్చింది.

# జట్టులోకి తిరిగి రావడం గర్వంగా ఉంది

## • కరుణ్ నాయర్ కీలక వ్యాఖ్యలు

ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ తన మనసులోని భావాలను బహిర్గతం చేశాడు. 2017లో చివరిసారి టెస్ట్ మ్యాచ్ ఆడిన తర్వాత జట్టులో స్థానం కోల్పోయిన నాయర్, ఇప్పుడు 2024–25 దేశవాళీ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో భారత జట్టులోకి తిరిగి వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో అత్యుత్తమ ఫామ్‌ను చూపించిన నాయర్, రంజీ ట్రోఫీలో తొమ్మిది మ్యాచ్‌ల్లో నాలుగు శతకాలు సహా 863 పరుగులు, విజయ్ హజారే ట్రోఫీలో ఎనిమిది ఇన్నింగ్స్‌లలో ఐదు శతకాలు సహా 779 పరుగులు చేసి తన అర్హతను నిరూపించాడు. ఈ ప్రదర్శనలే అతని మళ్లీ జాతీయ జట్టులోకి రావడానికి మార్గం సుగమం చేశాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌పై ఆరు వికెట్ల విజయంలో కీలకంగా 27 బంతుల్లో 44 పరుగులు చేసి జట్టును గెలుపు దిశగా నడిపిన నాయర్, మ్యాచ్ అనంతరం తన హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశాడు. “తిరిగి రావడం గర్వంగా ఉంది. చాలా సందేశాలు వచ్చాయి, చాలా ఆనందంగా ఉంది. ఈ పిలుపు కోసం నేను ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నాను. గత 12–16 నెలలుగా బాగా బ్యాటింగ్ చేస్తున్నాను. అదే ప్రక్రియను కొనసాగించాను. నేను చేస్తున్న పనులే చేస్తూ కొనసాగాను” అని అతను చెప్పాడు.



విదర్భ తరఫున రంజీ ట్రోఫీ గెలుపులో నాయర్ కీలక పాత్ర పోషించాడు. అతని బలమైన ప్రదర్శనకు ఫలితంగా, భారత జట్టులో తిరిగి స్థానం సంపాదించాడు. ఇంతకాలం తన ఫామ్‌ను నిరూపించేందుకు, తిరిగి పిలుపు కోసం ఎదురు చూసిన నాయర్ ఇప్పుడు తన ఆటతీరుతో మళ్లీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అంతేకాదు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే-ఆఫ్‌కు అర్హత సాధించలేకపోయినా, చివరి మ్యాచ్‌లో గెలిచినందుకు నాయర్ ఆనందం వ్యక్తం చేశాడు. “మేము మంచి టీం, కానీ ఈ సీజన్‌లో మా అత్యుత్తమ ఆట తేలలేదు. అయినా ఈ రాత్రి గెలుపుతో మేము మంచి జట్టు అని నిరూపించుకున్నాం” అని నాయర్ అన్నారు.ఈ మ్యాచ్‌లో యువ ఆటగాడు సమీర్ రిజ్వీ తన తొలి ఐపీఎల్ అర్ధ సెంచరీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నప్పటికీ, మిడిల్ ఓవర్లలో కరుణ్ నాయర్ ఇచ్చిన మద్దతు జట్టుకు ఎంతో కీలకంగా మారింది. “టోర్నమెంట్‌లోకి నేను చాలా పరుగులతో వచ్చాను. ఆత్మవిశ్వాసంతో బంతిని బాగా హిట్ చేస్తున్నాను. కొచ్‌లు నా వద్ద ఎక్కువ సమయం కేటాయించారు, పెద్ద షాట్లు ఆడమని ప్రోత్సహించారు. దాంతో నేను దూకుడుగా షాట్లు ఆడగలగుతున్నాను” అని నాయర్ అన్నాడు.ఇక ఈ మళ్లీ భారత జట్టులోకి వచ్చి నిలిచే అవకాశం పొందాలంటే, నాయర్ తన నాణ్యతను ఇలాగే నిరూపిస్తూ కొనసాగించాల్సిందే. ఓ టైమ్‌లో ట్రిపుల్ సెంచరీ చేసినప్పటికీ టీమ్ నుండి తప్పించబడ్డ కరుణ్, ఇప్పుడు తనను నిరూపించుకునే మరో గొప్ప అవకాశాన్ని గట్టిగా పట్టుకోవాలని చూస్తున్నాడు.

# పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

- మరిహరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది
- థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు
- మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా
- మీడియా సమావేంలో నిర్మాత దిల్ రాజ్

**హైదరాబాద్,మే26:** పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు.రెంట్,పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో



ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

# కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం




- ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది.ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్



హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ఫ్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజ రాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు-'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.




# 28న మిరాయ్ మూవీ టీజర్

హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ-జర్ రాబోతున్నట్లు- ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు-ందని టీ-ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ -ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు-గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

# 'హరిహర వీరమల్లు' నుంచి క్రేజీ సాంగ్ వచ్చేస్తోంది..

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న పిరియాడిక్ మూవీ 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న పవన్‌కు జోడీగా హాట్ బ్యూటీ నిధి అగర్వాల్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫోటోలు, టీజర్, సాంగ్స్ మంచి స్పందన వచ్చింది. తాజాగా మరో సాంగ్ రిలీజ్ చేయబో తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'తార తార' అంటూ సాగే సిజ్లింగ్ సింగిల్ ను విడుదల చేయను న్నట్లు వెల్లడించారు.'హాటెస్ట్ ట్రాక్ ఆఫ్ ది ఇయర్' కోసం సిద్ధంగా ఉండంటూ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. 28న ఉదయం 10.20 నిమిషాలకు ఫుల్ సాంగ్ ను వదలబో తున్నామని చెబుతూ.. ఈ సాంగ్ లో చిందులేసిన నిధి అగర్వాల్ ఫోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ నిధి తన అందాలతో సెగలు పుట్టించేలా కనిపిస్తున్నారు. దీంతో ఈ సాంగ్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. కాగా, షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ మూవీ జూన్ 12 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





# 2026 సంక్రాంతి బరిలో యంగ్ హీరో.. రిలీజ్ డేట్ ప్రకటన

నవీన్ పొలిశెట్టి.. చేసిన సినిమాలు తక్కువైనా.. మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు. 'జాతి రత్నాలు' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నవీన్.. ఆ తర్వాత 'మిస్ శెట్టి.. మిస్టర్ పొలిశెట్టి' సినిమాతో ప్రేక్షకుల ముందకు వచ్చాడు. ఈ సినిమా అంతగా ఆడకపోయినా.. నవీన్ యాక్టింగ్‌కి మాత్రం మంచి మార్కులే పడ్డాయి. త్వరలో అతను 'అనగనగా ఒక రాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన వీడియోలకు విశేష స్పందన వచ్చించింది.మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని చిత్ర యూనిట్ వెల్లడించింది. సంక్రాంతి కానుకగా ఈ సినిమాను 2026 జనవరి 14వ తేదీన విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఓ చిన్న గ్లింప్స్‌ని కూడా విడుదల చేసింది. అందులో బైక్‌పై కూర్చొని లుంగీతో మాస్ లుక్‌లో నవీన్ మనకి కనిపిస్తున్నాడు. 'ఈ సంక్రాంతికి దద్దరిల్లే నవ్వులని ఆనందాన్ని తీసుకొస్తున్నాము' అంటూ చిత్ర యూనిట్ పేర్కొంది. మరి సంక్రాంతి బరిలో ఉన్న సినిమాలతో ఈ సినిమా ఢీ కొట్టి ఏ స్థాయిలో విజయం సాధిస్తుందో తెలియాలంటే.జనవరి 14,2026 వరకూ వేచి చూడాల్సిందే.